

స్టూడెంట్ పాస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎన్వీఎస్‌రెడ్డి, కేవీబీ రెడ్డి, విద్యార్థులు

# మెట్రో 'సూపర్' పాస్

● కాలేజీ విద్యార్థులకు మాత్రమే

హైదరాబాద్ సిటీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): కాలేజీ విద్యార్థుల సౌకర్యార్థం జూలై 1 నుంచి 'సూపర్ సేవర్ స్టూడెంట్ పాస్'ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. శనివారం ఎల్అండ్‌టీ ఎండీ కేవీబీ రెడ్డితో కలిసి ఆయన స్టూడెంట్ పాస్ పోస్టర్‌ను అమీర్‌పేట్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ 1998 ఏప్రిల్ 1 తర్వాత పుట్టిన విద్యార్థులందరూ

మిగతా 7వ పేజీలో..

## మెట్రో 'సూపర్' పాస్

(5వ పేజీ తరువాయి)

స్టూడెంట్ పాస్‌కు అర్హులన్నారు. ఈ ఆఫర్ కింద విద్యార్థులు 20 ట్రిప్పులకు మాత్రమే డబ్బులు చెల్లించి, అన్ని ఫేర్ జోన్లలో 30 ట్రిప్పుల వరకు ఉచితంగా ప్రయాణించవచ్చన్నారు. ఇందుకు తప్పనిసరిగా కొత్త బ్రాండెడ్ స్మార్ట్ కార్డును కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన తేదీ నుంచి 30 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని తెలిపారు.

ఈ ఆఫర్ 2024 మార్చి 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. మెట్రో స్టేషన్లలో సూపర్ సేవర్ పాస్‌లను కొనుగోలు చేసిన విద్యార్థులు హైదరాబాద్ మెట్రోరైలుతో అనుసంధానం కలిగిన రిలయన్స్ ట్రెండ్, 24 సెవెన్ కన్వీనియన్స్ స్టోర్లు, తదితర వాణిజ్య సంస్థల ద్వారా రాయితీ కూపన్లను కూడా పొందవచ్చని చెప్పారు. మరిన్ని వివరాలకు టీటీటీ.డబ్ల్యుడబ్ల్యుటీ.లాచారు సంప్రదించవచ్చని పేర్కొన్నారు. మెట్రోరైల్‌లో విద్యార్థులకు రాయితీతో కూడిన పాస్‌లు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామని సీపీఎం నగర కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు.

### ఆరేళ్లలో 40 కోట్ల మంది రాకపోకలు

నగరంలో 2017 నవంబర్ 29న మెట్రో రైళ్లు ప్రారంభమయ్యాయని, అప్పటి నుంచి ఇప్పటి వరకు 40కోట్ల మందికి నిరంతరాయంగా సేవలందించాయని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, ప్రస్తుతం రోజుకు సగటున 4.90లక్షల మంది రాకపోకలు సాగిస్తున్నారన్నారు.